లారీ ఢీకొని నవ దంపతులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: లారీ స్కూటర్ను ఢీకొన్న సంఘటనలో నవ దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. కడప జిల్లా పైడిపాలెం కు చెందిన బాలబ్రహ్మ 25, నెల రోజుల క్రితం పులివెందుల మురారి చింతల లో ఉంటున్న రేష్మ 19 ని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో నవ వధూవరులు మదన పల్లిలో ఉంటున్న బంధువుల ఇంటికి బైకులో వస్తుండగా, మార్గమధ్యంలోని బి కొత్తకోట మండలం పాండ్లమడుగు కాసు వద్దకు రాగానే లారీ బైక్ను ఢీకొంది. ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దానికి వన్నపేట్ వాహనములో చికిత్స నిమిత్తం కాకుండా మదనపల్లి జిల్లాఆపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు వారికి విలువైన వైద్యం అందించి, వారి పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రిఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని బి.కొత్తకోట పోలీసులు తెలిపారు.

షాదీ మహల్ కు సీసీ రోడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు: షాదీ మహల్ కు సీసీ రోడ్లు పీలేరు పంచాయతీ సర్పంచ్ జీనత్ షఫీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని పీలేరు ముస్లిం నాయకులు రియల్టర్ మోదీన్ బాషా,ఆర్.కె. సూపర్ మార్కెట్ నిర్వాహకులు రఫీ తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ కో ఆప్షన్ షఫీ మరియు పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ మాటలాడుతు హిందూ ముస్లిం మత పెద్దలు మరియు వార్డ్ మెంబర్లు పూజా కార్యక్రమంతో సీసీ రోడ్లు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.పీలేరు పంచాయితీ తిరుపతి రోడ్డు నందు షాదీ మహల్ నిర్మించదానికి రెండు కోట్లపై విలువచేసే స్థలం కేటాయించగా షాదీ మహల్ కు వెళ్లే దారికి 30 లక్షల రూపాయలు జడ్పీ నిధులతో సుమారు 500 మీటర్లు సిసి రోడ్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి(పెద్దాయన) ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున రెడ్డి,పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, సీఈఓ ప్రభాకర్ రెడ్డి వీరి సహకారంతో సీసీ రోడ్లు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

అప్సా జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం ఆదివారం రాయచోటి పట్టణంలోని స్థానిక ప్రతిభ జూనియర్ కళా శాల యందు జరిగినది ఈ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులురాష్ట్ర ఉపాధ్యక్షులు జీవి సత్యనారాయణ, రాష్ట్ర సహాధ్యక్షులు శ్రీరామ మోహన్ రెడ్డి విచ్చేసి నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులుగా పరశురాం, జిల్లా అధ్యక్షులుగా నరసింహులు ,ప్రధాన కార్యదర్శిగా రమణారెడ్డి, కోశాధికారిగా శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులుగా పి. నరేంద్ర ,ఆర్ రామాంజనేయరెడ్డి డి రామేశ్వర్, ఓ .కవిత, జిల్లా కార్యదర్శిగా జి బాలాజీ, టి శ్రీనివాసులు ,విజయకుమార్ రెడ్డి పి బాల రాజు, శేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కే సదాశివుడు, చెన్నకృష్ణ ,కృష్ణవేణి, ఎం రవీంద్ర నాయక్, గంగన్న, కార్యాలయ ప్రముఖ రెడ్డి ప్రసాద్, మీడియా ఇన్చార్జి కే వెంకటేశ్వర్లు, మహిళా కన్వీనర్లు సుశీలమ్మ, శైలజ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులందరూ జిల్లాలోని ఉపాధ్యాయుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

20 లీటర్ల సారాయి స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: 20 లీటర్ల సారాయి స్వాధీనం, 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం ఒకరు అరెస్ట్ రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై.గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్బంగా సీఐ మాటలాడుతు తమకు రాబడిన సమాచారము మేరకు కె.వి.పల్లి మండలము, జిల్లెలమంద, పెండ్లిపెంట గ్రామము అడవి ప్రాంతంలో దాడులు చేయగా చంద్రయ్య అనే అతని వద్ద 20 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయినదని అన్నారు. అదే మండలం, జిల్లెలమంద తాండా తూర్పు దిశలో ఉన్న అడవి ప్రాంతం లో దాడులు చేయగా మూడు ప్లాస్టిక్ డ్రమ్ములలో సుమారు 600 లీటర్ల సారాయి తయారు చేయుటకు సిద్ధంగా ఉన్న బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసులు నమోదు చేయడం అయినదని తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి. ఎస్ ఐ.లక్ష్మి నరసయ్య, హెడ్ కానిస్టేబుల్ యోగానంద, కానిస్టేబుల్ లు సుధాకర్, బాలకృష్ణ, పాల్గొన్నారు

బ్రహ్మంసాగర్ పార్క్ పనులు పూర్తిచేయాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ వద్ద అభివృద్ధికి నోచుకోని పార్కు పనులు పైన రోడ్డు పనులు, శిధిలావస్థలో ఉన్న నేమ్ బోర్డు పనులను పూర్తి చేయాలని మాజీ ఎంపీపీ మాలెపాటి సుబ్బారావు పేర్కొన్నారు. బ్రహ్మంసాగర్ రూపకర్త చీఫ్ ఇంజనీర్ విగ్రహం వద్ద శిధిలావస్థలో పార్కు పనులతో పాటు సోనియాగాంధి, రాజశేఖర్ రెడ్డి నేమ్ బోర్డు పనులను కూడ పూర్తిచేయాలని, గతంలో లీకేజి కాలువ పనులు చేస్తూ భారీ వాహణాలు తిరగడంతో దెబ్బతిన్న రోడ్డుపనులను తెలుగుగంగ అధికారులు స్పందించకపోవడం బాధాకరంగా ఉందని, ఈ ప్రభుత్వం కూడ కనీసం దానిపైన వైసీపీ ప్రజాప్రతినిధులు నోరు విప్పకపోవడం బాధాకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రారావు, స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శంకుస్థాపన కనీసం నేమ్ ప్లేట్ కూడ లేకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. అదేవిధంగా రేకులకుంట పంచాయతీలో కోటి 30లక్షలతో రోడ్లు పనులు కూడ టెండర్ పిలిచి పనులు కూడ ఆగిపోవడం, పెండింగ్లో ఉన్న సచివాలయం, రైతుభరోసా కేంద్రాలు కూడ పూర్తి చేయలేని అసమర్ధ ప్రభుత్వంగా మారిందన్నారు. నాయకులు మాత్రం అభివృద్ధి పనులు అని చెప్పుకోవడం బాధాకరంగా ఉందని, ఇప్పటికైన ప్రజాప్రతినిధులు పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.

దసరా సెలవులు పొడిగించాలని వినతి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వ విద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలలకు దసరా సెలవులు ఈనెల 16 నుంచి 24 తేదీ వరకు ప్రకటించాలని గవర్నమెంట్ కాలేజ్ గజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (జిసిజిటిఏ) జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ఎల్. నాగభూషణం రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీదం విజయ్ కుమార్ కోరారు. యోగివేమన విశ్వవిద్యాలయం కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య కె.రఘుబాబు కలసి కోరారు. ఈ మేరకు వారు వినతి పత్రాన్ని సమర్పించారు. డిగ్రీ కళాశాలకు 20 తేదీ నుంచి 25 వరకు విశ్వవిద్యాలయం సెలవులు ప్రకటించిందని దాన్ని సవరిస్తూ 16 వ తేదీ నుంచి ఇవ్వాలని కోరారు. దసరా ఉత్సవాలను జరుపుకోవడానికి అధ్యాపకులు తమ తమ స్వదేశీ ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా సెలవులు పొడిగించాలని కోరారు.

క్రికెట్ బెట్టింగ్‌పై ఎస్పీ సీరియస్

బుకీలకు బారీ కౌన్సెలింగ్- జిల్లా వ్యాప్తంగా లాడ్జిలు,హెటవహల్ల తనిఖీలు- పోలీసుల అదుపులో 15 మంది బుకీలు

విశాలాంధ్ర -కడప: క్రికెట్ బెట్టింగుకు పెట్టింది పేరైన కడప జిల్లాలో దానికి అడ్డు కట్ట వేసేందుకు ఎస్పీ వేట మొదలు పెట్టాడు. ఆట మొదలైతే చాలు బెట్టింగ్ జోరు కొనసాగించే వారిపై కొరడా ఝులిపించ నున్నారు. ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ పై ప్రత్యేక గురి పెట్టారు. ఆదివారం వైయస్సార్ జిల్లా వ్యాప్తంగా ఏ కాలంలో లాడ్జిలు ,హెటల్లు, అనుమానిత ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. పలుచోట్ల తనిఖీల్లో ఆయనే స్వయంగా పాల్గొనడంతో పాటు క్రికెట్ బుకీలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మీరు బెట్టింగ్ ఆట మొదలెడితే తాను వేట కొనసాగిస్తానన్న హెచ్చరికలు చేసే విధంగా క్రికెట్ బుకీలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా పలువురు బుకీలు పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు.

మెరుపు దాడులు: క్రికెట్ బెట్టింగ్ పై జిల్లా వ్యాప్తంగా కడప యస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు పోలీసులు ఏ కాలంలో మెరుపు దాడులు చేశారు. జిల్లాలోని లాడ్జిలు, హెటల్లలో తనిఖీలు చేసి 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. కడప నగరంలో 68 లాడ్జిలు, హెటల్లలో తనిఖీ చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. మైదుకూరులో10 లాడ్జిల్లో తనిఖీ చేసి ఇద్దరిని, జమ్మలమడుగులో ఐదు లాడ్జిలు తనిఖీ చేసి మరో ఇద్దరిని, ప్రొద్దుటూరులో 35 లాడ్జిలు తనిఖీ చేసి ఏడు మందిని అదుపులోకి తీసుకున్నారు. పులివెందులలో కూడా 12 లాడ్జిల్లో తనిఖీలు నిర్వహించారు .మొత్తం 15 పోలీసులు అదుపులోకి తీసుకున్నారు .ప్రొద్దుటూరులో క్రికెట్ బుకీలకు స్వయంగా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ బారీ కౌన్సిలింగ్ ఇచ్చారు .

ఎస్పీ వార్నింగ్: అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయా లని చూస్తే ఊరుకునేది లేదని జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ క్రికెట్ బుకీలకు,నిర్వాహకులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో ప్రొద్దుటూరు పట్ట ణం లోని 36 మంది క్రికెట్ బుకీలకు జిల్లా ఎస్పీ ఆదివారం భారీ కౌన్సిలింగ్ నిర్వహించి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన తో మెలగాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగు తుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే ఆ సమాచా రాన్ని డయల్ 100 కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్.పి విజ్ఞప్తి చేశారు. సమాచార మిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జిల్లా ఎస్.పివెంట ఫ్యాక్షన్ జోన్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, ఎస్.బి ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ రాజారెడ్డి, టూ టౌన్ సి.ఐ ఇబ్రహీం ఉన్నారు.యస్పీ కౌన్సిలింగ్ అనంతరం బుకీలను తహసిల్దార్ వద్ద బైండోవర్ చేశారు.

ఆశాల ప్రాణాలు కాపాడండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : అదనపు పని భారం వలన ఆశా కార్యకర్తలు తట్టుకోలేక క్షణక్షణం నరకయాతన అనుభవిస్తున్నారని వెట్టిచాకిరికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని పని వారం తగ్గించి ఆశాల ప్రాణాలు కాపాడాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిని జిల్లా ఉపాధ్యక్షులు అమ్ములు మరియమ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏ ఐ టి యు సి జిల్లా కార్యాలయంలో జరిగిన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం అమ్ములు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో గుంటి. వేణుగోపాల్, పి సుభాషిని పాల్గొని మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు తీవ్రమైన పని భారం అధికారులు కల్పిస్తూ ఉదయం 6 గంటలు నుంచి రాత్రి 10 గంటల వరకు సర్వేల రూపంలో సర్వేలు చేయాలని ఆశాలకు సంబంధం లేని పనులు ఆశాలతో చేస్తున్నారని ఈ ఒత్తిళ్లతోనే తీవ్ర మనస్థాపానికి గురి అవుతున్న ఆశా కార్యకర్తలు మరల గత నెల 15వ తేదీ నుండి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష పనులు ఆశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని తెల్లవారు జామున నుండే ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు పనిచేయాల్సి వస్తుందని ఈ ఒత్తిళ్లు భరించలేక తీవ్రమైన మనస్థాపానికి గురై ఆశా కార్యకర్తలు అనారోగ్యం పాలై మరణిస్తున్నారని తెలిపారు. తాడేపల్లి లో పని భారం ఎక్కువై కృపమ్మ, పుంగనూరులో ఒక ఆశా కార్యకర్త మరణించడం బాధాకరమన్నారు. తీవ్ర పని ఒత్తిడి వలన మరణించిన ఆశా కార్యకర్త లకు నష్టపరిహారంగా 50 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒక్కరోజు సెలవు కోరిన ఒక్క గంట అనుమతి కావాలన్నా అధికారుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తుందని అన్నా రు. దీని వలన ఆశాలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆశా కార్యకర్తలకు సెలవు ఉన్నాయని గతంలో తెలియజేసినప్పటికి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏమాత్రం కూడా ఆశాలకు సెలవు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఆశాలపై పని భారాన్ని ఒత్తిళ్లను తగ్గించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపడతామని ఎన్ని అడ్డంకులు అధికారులు సృష్టించిన వెనుకడుగు వేసే ప్రశ్న లేదని అవసరమైతే సమ్మెకు పిలిపిస్తామని తెలిపారు. ఉదయం 10 నుండి సాయంకాలం 5 గంటల వరకు ఆశాలకు పనిగంటలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు మరియమ్మ,సహాయ కార్యదర్శిలు శోభ రాణి,మీనా, సుధారాణి, పెద్ద అనసూయ, చిన్న అనసూయ, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నీటి కేటాయింపులల్లో అన్యాయం జరిగితే మరో పోరాటానికి సిద్ధం

అఖిలపక్ష సమావేశంలో నేతల హెచ్చరిక

విశాలాంధ్ర-వేంపల్లె: కృష్ణానదీ జలాల కేటాయింపులలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగే మరో పోరాటానికి సిద్ధమని వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన అఖిలపక్షం సమావేశంలో ప్రజాసంఘాల నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. సీపీఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి బ్రహ్మం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ కృష్ణాజలాల వివాదాంపై ఏర్పాటైన ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటిని పున:పంపిణీ పేరిట ఏపీ తెలంగాణ రాష్ట్రాలకే పరిమితం చేస్తూ బాధ్యతలను బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కట్టబెట్టి తద్వారా తెలంగాణలో రాజకీయం గా లబ్ధిపొందాలని చూస్తున్న బిజెపి కుట్రలను అడుగడుగునా ఎండగడతామన్నారు. సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర నది వివాదాల చట్టం 1956 ప్రకారం కృష్ణానీటి వివాదాలపై బచావత్ ట్రిబ్యునల్ 75శాతం నీటి లభ్యత ఆధారంగా మొత్తం కృష్ణానీటిలో 2130 టీఎంసీలు లెక్కగట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీలు, మహారాష్ట్రకు 525 టీఎంసీలు, కర్నాటకకు 734టీంఎసీలు కేటాయిస్తూ మిగులు జలాలలనను వాడుకునే వెసుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు కల్పిస్తూ తీర్పు చెప్పిందన్నారు. మళ్లీ మూడు రాష్ట్రాల విజ్ఞప్తి మేరకుఏర్పాటైన బ్రిజేస్‌కుమార్ ట్రిబ్యునల్ ఇది వరకే బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను యదావిధిగా అమలు చేస్తూనే మిగులు జలాలనను 448 టీఎంసీలుగా లెక్కగట్టిమ మూడు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసిన బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పర్యవసానం మిగులు జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న గాలేరు-నగరి, హంద్రీనీవా, వెలిగొండ, తెలుగుగంగ ప్రాజెక్టుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసలు బనాయించి జైలులో పెట్టి మందస్తు అరెస్టుల పేరిట ఉద్యమాలను అణచివేస్తూ నిరంకుశ వైఖరిని అవలంబిస్తూ రాష్ట్రఅభివృద్ధిని రాయలసీమ ప్రయోజనాలను బిజెంపికి తాకట్టు పెడుతున్న రాయలసీమ ద్రోహి జగన్ అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 9వ తేదీన కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తీర్మానం చేశారని వెంకటరాములు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ తరుపున నరసింహారెడ్డి, సాంబశివారెడ్డి, సుబ్బారెడ్డి, అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న టిడిపి తరుపన షేక్ మహబూబ్‌బాషా, షరీఫ్, మేదర రవికుమార్, ఆమ్‌ఆద్మీపార్టీ తరుపున రహంతుల్లా, ఖాదర్, సమీర్, పిపిఐ ఎంఎల్ డ్యూడెమాక్రసీ నాయకులు, రాము తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం ఎమ్మెల్యేపై బురద చల్లే కార్యక్రమం మానుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పై పుత్త నరసింహారెడ్డి బురదజల్లే కార్యక్రమం మానుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం కడప నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమలాపురం ఎమ్మెల్యే పై కేవలం బురద జల్లేలా అజ్ఞాని గా టీడీపీ నేత పుత్త నరసింహా రెడ్డి వ్యవహారం బాగా లేదన్నారు. తయూబ్ ముస్లిం సొసైటీ స్థలాన్ని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మోసం చేసి తీసుకున్నారని ఆరోపణలు చేయడం విడ్డూరంగా మండిపడ్డారు. తయూబ్ ముస్లిం సొసైటీ కమిటీ సభ్యులు పుత్త ఆరోపణలు ఖండించారు. పుత్త నరసింహా రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితువు పలికారు. 7 రోడ్స్ లో బహిరంగ చర్చకు పిలుస్తున్నాని పుత్త నీవు చేసిన ఆరోపణలు రుజువు చేయాలి లేదంటే ఇలాంటి లేనిపోని ఆరోపణలు మా ఎమ్మెల్యే రవీంద్ర రెడ్డి పై మాట్లాడడం చాలా దుర్మార్గమని తెలిపారు. తయూబ్ పాలిటెక్నిక్ కళాశాల, ముస్లిం సొసైటీ వ్యవహారం కోర్టులో నడుస్తుంది. కోర్టు అగ్రిమెంట్ లు కోర్టు ఆర్డర్ పూర్తిగా పుత్తా నరసింహా రెడ్డి చదవాలని వాస్తవాలు తెలుసుకుని పుత్త ఆరోపణలు చేయాలని, నువ్వు చేసేది కబ్జాలు, దౌర్జన్యం, రౌడీ యిజం. కాబట్టి నిన్ను నాలుగు సార్లు కమలాపూర్ నియోజకవర్గపు ప్రజలు ఓడించారని తెలిపారు. ప్రజా నాయకుడిగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సేవలు చేస్తున్నారు. ప్రజలకు ఇన్నేళ్లలో టీడీపీ నేత పుత్త ఎం చేసాడో రుజువు చేయాలని తెలిపారు అనంతరం తయ్యబ్ ముస్లిం పాలిటెక్నిక్ సొసైటీ అధ్యక్షులు ఖాదర్బాషా మాట్లాడుతూ మా పాలిటెక్నిక్ కళాశాలలో మేము అడ్మిషన్ చేస్తున్నాం మేము జీతాలు ఇస్తున్నాం మేము అన్ని చేస్తున్నాం కనుక కళాశాల అభివృద్ధి కోసం స్థలం అమ్మడం జరిగిందని తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే ఎప్పుడు మమ్మల్ని దౌర్జన్యంగా స్థలం గురించి గాని అడగలేదు మేమే ఆయన దగ్గరికి పోయి మా కళాశాల స్థలం కొంత వేరే అతనికి అమ్మినాము అతను సరిగా డబ్బులు ఇవ్వడం లేదని రవీంద్రనాథ్ రెడ్డికి మొరపెట్టుకున్నాం. అందుకు ఆయన మాకు వడ్డీకి అగ్రిమెంట్తో డబ్బులు ఇచ్చినారన్నారు. అంతకుమించి ఏమి జరగలేదు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పై అపోహలు చేయడం సరికాదని పుత్తా నరసింహారెడ్డికి తెలిపారు ఇలాంటి లేనిపోని మాటలు మాట్లాడి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయొద్దని తెలిపారు. అలాంటి ఏవైనా ఉంటే మేము ఎక్కడికి అయినా సిద్ధం అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

మల్చింగ్ విధానంపై రైతుల ఆసక్తి

విశాలాంధ్ర-పులివెందుల: వ్యవసాయంలో మల్చింగ్ విధానంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. బిందు, తుంపర సేద్యాల తరహాలో ఈ మల్చింగ్ విధానంపై ఇప్పుడిప్పుడే రైతులు వివిధ పంటలను సాగు చేసేందుకు ఉత్సాహం కనబరస్తున్నారు. ఈ విధానం కూడా ఎంతో ఊరటకలిస్తుందని రైతులు చెబుతున్నారు. ఈ సరికొత్త ప్రయోగం ద్వారా ఆశించిన ప్రయోజనాలు పొందే అవకాశం ఉన్నట్లు రైతులు వివరించారు. మొక్కచుట్టూ వ్యాపించి ఉన& వేరు వ్యవస్థను ఏదైనా పదార్థంతో కప్పడాన్ని మల్చింగ్ అంటారు. కృత్రిమంగా తయారు చేసే ప్లాస్టిక్ షీట్‌తోనూ ల్చింగ్ చేసే అవకాశం ఉంది. ఈ ప్ధతులను ఉపయోగించడం ద్వారా భూమిలోని తేమను సంరక్షించడంతో పాటు కలుపు నివారణ, నేల కోతకు గురికాకుండా కాపాడు కోవచ్చు. ఈ విఆనంలో రసాయన ఎరువులు, సస్యరక్షణకు అయ్యే ఖర్చును 25శానికి పైగా ఆదా చేసుకునే అవకాశం ఉందని రైతులు వెల్లడించారు. మల్చింఎ అనే వ్యవసాయం అలాగే తోట పని సాంకేతికఅకత అని అర్థం. ఇది సేంద్రీయ లేఆ ఆకర్బణ పదార్థాఅల పొరలతో నేల ఉపరితలాన్ని కప్పి ఉంచుతుంది. ఈ రక్షణకవ చం నేల తేమను కాపాడటం, కలుపు మొక్కల ఎదుగుదలను అణిచివేయడం, ఉష్ణోగ్రతు నియంత్రించడం, ఏల నిర్మాణాన్ని మెరుగరచడం, అలాగే ఈనేల కోతను తగ్గించడం వంటి అనేక ముఖ్యమైన ప్రయో జనాలు అందిస్తుంది. మల్చింగ్ అనే వ్యవసాయ ఉద్యాన వన అను వర్ధనాలకుఅనేక ప్రయోజనాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా విస్తతంగా ఆచరించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ మల్చింగ్ విధానానికి ఎక్కువగా ప్లాస్టిక్ పట్టలను ఉపయోగిస్తారు. ఒక కట్ట (400 మీటర్లు) ఖరీదు ఎయ్యి రూపాయల నుంచి నాణ్యత ఆధారంగా రూ.1500లు లేదా రెండే వేల రూపాయల వరకు ఉంటుందని రైతన్నలు చెబుతున్నారు. ఎకరాకు సాగు విస్తీర్ణం ఆధారంగా ఐదు లేదా 6 ప్లాస్టిక్ పట్టలను ఉపయోగిస్తారు. ఇలాంటి వ్యవసాయ విధానంలో మల్చింగ్ పద్ధతిని పాటించే రైతులకు ప్రభుత్వం కాస్త వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది. బిందు, తుంపుర సేద్యాల తరహాలో మల్చింగ్ ఉపయోగించే ప్లాస్టిక్ పట్లలకు రాయితీ అందిస్తే ఊరట కలుగుతుందని రైతులు చెబుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం స్పందించాలని రైతులు కోరుతున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలకు అధిక ప్రాధాన్యం : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-పీలేరు:- ముస్లింలకు అధిక ప్రాధ్యానం సీఎం.జగన్ కె సాధ్యమని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. పీలేరు షేక్ జీనత్ షఫీ పీలేరు సర్పంచ్ అయిన సందర్భంగా ఆదివారం ఏపీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష షఫీ స్వగృహమునకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.జీనత్ షఫీ ఆయనకు సాదర స్వాగతం పలికారు.

డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఏపీ అవుట్‌సోర్స్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులైన బద్వేలు నియోజక వర్గం పోరుమామిళ్ల వాసి అయిన డా.కళ్యాన్ చక్రవర్తిని బ్రహ్మంగారి మఠం శ్రీకృష్ణదేవరాయ బలిన కాపు తెలగ అన్నదాన సంఘం నందు ఘనంగా సన్మానించారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెగల అన్నదాన సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి పిల్ల నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డా.కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ బలిన సంఘంవారు అందరు ఐక్యంగా బి.మఠంలో అన్నదాన సంఘాన్ని నిర్వహిస్తూ సేవచేయడం ఎంతో గొప్ప విశయం అన్నారు. ఈ అన్నదాన సంఘం అభివృద్ధికి పెద్దలు బొల్లు సిద్దయ్య, నారాయణస్వామి, అధ్యక్షులు శ్రీరాములు మిగతా బలిజ సంఘీయు లందరు అభివృద్ధి చేయడం ఎంతో సంతోషమన్నారు. సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రామయ్య, ట్రేజరర్లు కొండయ్య, రామ్మోహన్, సంఘం నాయకులు మల్లెపూల సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య, ఆర్టీసి రమణయ్య, మల్లేపల్లి రమణయ్య, మాజీ సర్పంచ్ ఓబులేసు పాల్గొన్నారు.

లాడ్జీలలో పోలీసుల తనిఖీలు

విశాలాంధ్ర - మైదుకూరు : జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు మైదుకూరులో ఆదివారం సీఐ ఏపీ మస్తాన్ ఆధ్వర్యం లో పోలీసులు క్రికెట్ బెట్టింగ్ ,మట్కా ల పై తనిఖీలు నిర్వహించారు. అనంతరం మైదుకూరులో పలు లాడ్జీలు అనుమానం ఉన్న ప్రదేశాలలో పోలీసుల దాడులు నిర్వహించి లాడ్జిల ను క్షుణ్ణంగా పరీక్షించారు. అనుమానం ఉన్న వ్యక్తులు లాడ్జిలకు వస్తే సమాచారం అందించాలన్న వారికి తెలిపారు.

అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణంలో ఆర్య వైశ్య సభ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరపనున్న దసరా శరన్నవరత్రుల ఆహ్వాన పుస్తకం ఆవిష్కరించిన ఆర్యవైశ్య సభ అధ్యక్షుడ సూరిశెట్టి ప్రసాద్ గుప్తా మాట్లా డుతూ శ్రీమతకన్య పరమేశ్వరీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు 15వ తేదీ నుంచి భక్తులు పాల్గొని వాసవి మాత అనుగ్రహాన్ని పొందాలని ఆర్యవైశ్యులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తీగల వంతెన వద్ద బ్యారేజీని నిర్మించాలి

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమ పరిధిలోని నంద్యాల జిల్లా సమీపంలో కృష్ణానదిపై తిరుపతి- కల్వకుర్తి మార్గాన హైవే నిర్మిస్తున్న తీగల వంతెన వద్ద బ్యారేజీని కూడా నిర్మించాలని సామాజిక విశ్లేషకులు సదా ఓబులరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యారేజీని ఏర్పాటు చేయడం ద్వారా సుమారు 60టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందని, ఈ నీళ్ల రాయలసీమకు సాగు,తాగునీటికి ఉపయోగించుకోవచ్చన్నారు. రాయలసీమలోని శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం 854 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు ద్వారా రాయలసీమలోని ప్రాజెక్టు లను నీరు అందుతుందన్నారు. దీంతోపాటు కరెంటు ఉత్పత్తి చేసే క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టులోని నీటిని తెలంగాణ ప్రభుత్వం తరలించుకుపోతున్నా నాటి అధికారపార్టీ టీడీపీ అప్పటి ప్రతిపక్షపార్టీ వైసీపీ నాయకులు నీటి గురించి ప్రస్తావించకుండా మౌనంగా ఉండిపోవడం వల్లనే నేడు రాయలసీమకు నీటి విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు. 1951లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో సిద్దేశ్వరం సమీపంలో కృష్ణానదిపై ప్రాజెక్టునకు శంకు స్థాపన చేశారన్నారు. అయితే అప్పట్లో కోస్తా ఆంధ్ర నేతల ఒత్తిడి కారణంగా ప్రాజె క్టు నిర్మాణం ఆదిలోనే ఆగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. 1951లో నిర్మా ణం కావాల్సిన సిద్దేశ్వరం ప్రాజెక్టు నేడు ప్రభుత్వం వరమాల పథకం కింద తిరుపతి నుంచి కల్వకుర్తి వరకు జాతీయ రహదారిని నిర్మిస్తోందన్నారు. ఆ రహదారి నంద్యాల సమీపంలోని సంగమేశ్వర మీదుగా వెళుతుందని, ఈ దిశగా కేంద్రం అక్కడ తీగల వంతెన నిర్మిస్తోందన్నారు. తీగల వంతెనతో పాటు బ్యారేజీని నిర్మిస్తే రాయలసీమ రైతులకు కాస్త ఊరటకలుగుతుందనే అభిప్రయాయం సీమ ప్రజల్లో వ్యక్తమవుతోందన్నారు. ఇప్పటికైనా అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీల నాయకులు స్పందించి తీగల వంతెనతోపాటు బ్యారేజీని నిర్మించాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అవినీతి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని తెలుగు దేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేకే చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని,మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలు 30వ రోజుకు చేరుకున్నాయి. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎటు చూసినా అవినీతి కనిపిస్తుందని అవినీతి పరులు రాజ్యమేలుతున్నారని నారా లోకేష్ బాబు తలపెట్టిన యువగళం పాద యాత్రకు వస్తున్న అశేష జనవాహిని చూసి తట్టుకోలేక పోయారని అదే సమయంలో చంద్రబాబు చేపట్టిన రోడ్ షో కార్యక్రమానికి జనం నుంచి మంచి స్పందన రావడం చూసినటువంటి వైసీపీ అక్రమంగా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేపించి జైల్లో ఉంచారని ఆరోపించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజుల ఖాదర్ భాషా, పట్టణ అధ్యక్షు లు బొనమల ఖాదర్ వలీ, మురికినాటి వెంకట సుబ్బారెడ్డి , ఉమాపతి రెడ్డి , చెన్నకృష్ణ రెడ్డి ,నరసింహారెడ్డి శివారెడ్డి ,హరి ,రియాజ్ ,సత్యా రెడ్డి , రజాక్ , జిలాన్,రమణ రవి రెడ్డి, మహబూబ్ వలీ ,ఎన్ సహదేవరెడ్డి సుబ్బయ్య నాయుడు , సుబహాన్ ,రామకృష్ణ గౌడ్ ,రామబసి రెడ్డి , మంజూరు , రేడ్డెయ్య యాదవ్ ,దిలీప్ రాజు , రామంజూలు, జగిలి సుబ్బరాయుడు, ఎస్ వెంకట్రామిరెడ్డి, భవనం వెంకట రామిరెడ్డి నాగవసిరెడ్డి జయరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి గంగయ్య చాంద్ బాషా వలి ,సిద్దిక్ భాష , కుమార్ , అర్షద్ అయుం ,రఫీ రామానాయుడు ఈశ్వరయ్య సుబ్బయ్య , అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా



క్రికెట్ బెట్టింగ్ జోలికెళితే కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ

విశాలాంధ్ర -కడప /ప్రొద్దుటూరు: అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించ వచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ హెచ్చరించారు. ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో ప్రొద్దుటూరు పట్టణం లోని 36 మంది క్రికెట్ బుకీలకు జిల్లా ఎస్పీ ఆదివారం నగరంలో భారీ ఎత్తున కౌన్సిలింగ్ నిర్వహించి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన తో మెలగాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుకీ లను కౌన్సిలింగ్ అనంతరం తహ సీ ల్దార్ ల వద్ద బైండ్ ఓవర్ చేశారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని డయల్ 100 కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్.పి విజ్ఞప్తి చేశారు. సమాచార

మిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. జిల్లా ఎస్.పి వెంట ఫ్యాక్షన్ జోన్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, ఎస్.బి ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ రాజారెడ్డి, టూ టౌన్ సి.ఐ ఇబ్రహీం, సిబ్బంది ఉన్నారు.

లాడ్జీలలో పోలీసుల తనిఖీలు

విశాలాంధ్ర-కడప : కడప నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జీల లో పోలీస్ అధికారులు, సిబ్బంది చేస్తున్న ఆకస్మిక తనిఖీల ప్రక్రియ ను ఆదివారం జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది కి పలు సూచనలు చేశారు. లాడ్జి లోని రిజిస్టర్ లను పరిశీలించి బస చేసిన వారి వివరాలు ఆరా తీయాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. అనుమానస్పదంగా ఉండే వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని లాడ్జీ నిర్వాహకులకు తెలియ చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, వన్ టౌన్ సి.ఐ నాగరాజు, సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

రామిరెడ్డికి నివాళి

విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధి లో నివాసముం టున్న వృషభాచ లేశ్వ ర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మ న్ బస్సు శివారెడ్డి సోదరుడు వరికూటి రామిరెడ్డికి ఆదివారం పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి నివాళులు అర్పించారు. అనారోగ్యం తో రామిరెడ్డి మృతి చెందారు. ఈ సందర్భంగా తెలుసుకున్న రామిరెడ్డి ఇంటికి వెళ్లి మృతదేశం వద్ద నివాళులు అర్పించారు. రామిరెడ్డి సేవలను ఆయన కొనియాడారు.

10 నుంచి జరుగు ధర్నాలో వివోఏ లకు సంబంధం లేదు

విశాలాంధ్ర-సిద్దవటం : ఈనెల 10వ తేదీ నుంచి వివోఏల హక్కుల పేరుతో కొన్ని యూనియన్లు ధర్నా, వంట వార్పు కార్యక్రమాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ కార్యక్రమాలతో వివోఏ లకు ఎలాంటి సంబంధం లేదని ఏపీ వైఎస్ఆర్ క్రాంతి పథం యూనియన్ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షురాలు బోవిళ్ళ మంజుల తెలిపారు. మండ లకేంద్రమైన సిద్దవటంలో ఆమె ఆదివారం విలేకరు లతో మాట్లాడుతూ వివోఏల కోసం ప్రభుత్వం అన్నీ రకాలుగా సహకరి స్తుందని, కొంత మంది వారి ఉనికిని కాపాడుకోవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వానికి వివోఏ లను చెడ్డచేస్తున్నారన్నారు. పక్క రాష్ట్రం తెలంగాణలో ఆప్రభుత్వం వివోఏ లకు రూ.5 వేలు గౌరవ వేతనం మాత్రమే ఇస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం మేనిఫెస్టోలో విఓఏ లకు గౌరవ వేతనం 2019లో పెంచుతామని చెప్పి రూ. 8వేలు పెంచిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే నన్నారు. మూడు నెలలకు ఒక్కసారి ఇచ్చే గౌరవ వేతనాన్ని ప్రభుత్వం ప్రతి నెల ఇస్తోందన్నారు.

ఏంజెల్స్ లేడీస్ హాస్టల్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని రమేష్ థియేటర్ ఎదురుగా ఉన్న రాధాకృష్ణ నగర్‌లో ఏంజెల్స్ లేడీస్ హాస్టల్‌ను ఆదివారం సాయం త్రం గౌస్ కమ్యూనికేషన్స్ అధినేత గౌస్ భాష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసీ సౌకర్యంతో పాటు ప్యూరిఫైడ్ కూల్ డ్రింకింగ్ వాటర్, స్నానాలకు వేడి నీళ్ల సౌకర్యం కూడా ఉందన్నారు. రుచికరమైన వెజ్, నాన్ వెజ్ భోజనాలు, 24 గంటలు వైఫై తో పాటు, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎల్ఈడి టీవీ, లాకర్, వాషింగ్ మిషన్ వంటి అధునాతనమైన సౌకర్యాలు ఉన్నా యన్నారు. 2, 3 మరియు 5 షేరింగ్, ఒకరోజు స్టే, సదుపాయము కూడా ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాంద్ బాషా, కమల్ భాష, అయేషా, సత్రీన్, ఎస్ఎండి సోహెల్, ఆర్షియా,సాకీద్, సమద్, సుధా, జయదేవ్ రెడ్డి, కుమార్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర - చెన్నూరు : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పరిషత్ సభాభవనం నందు అక్టోబర్ 5 న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొక్కరాయపల్లె ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి హేమలతలిను గ్రామస్తులు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి-2 సునీత హాజరయ్యారు. ఎం.ఇ.ఓ. మాట్లాడుతూ ఉపాధ్యాయుని పనితీరు అభినందనీయమన్నారు. అవార్డు స్వీకరణ మరింత భాధ్యత పెంచుతుందని, విద్యార్థులలో సామర్థ్యాల పెంచుటకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలన్నారు. విద్యాశాఖలో ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన సాంకేతిక పద్ధతులకు అనుగుణంగా ఉపాధ్యాయులు అప్డేటెడ్‌గా ఉంటూ మన మండలానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవణయ్య, వీరనారాయణ, రిటైర్డ్ హెచ్. యం.రామచంద్రయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ రెడ్డెమ్మ, గ్రామ సర్పంచ్, సూర్య నారాయణ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీనీకాయల క్రయ విక్రయాలకు విశేష స్పందన

స్యూట్ నివారణలో సఫలీకృతం- ఫలించిన సీఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిల ఆకాంక్ష

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం వ్యవసాయం మార్కెట్‌లో ఏర్పాటు చేసిన చీనీకాయల క్రయ విక్రయాలకు విశేష స్పందన లభిస్తోంది. మరోవైపు స్యూట్ నివారణలో అధికారులు సఫలీకృతమయ్యారు. దీంతో ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, చైర్మన్ చిన్నప్పల చిరకాల వాంఛ నెరవేరింది. ప్రస్తుత చీనీ కాయల కొనుగోలులో గ్రేడింగ్ నిర్వహిస్తున్న కారణంగా చీనీకాయల రైతులకు కాస్త ఉపశమనం కలుగుతోంది. అనంత జిల్లాతో పోలిస్తే ఇక్కడ నిర్వహించే చీనీకాయల కొనుగోళ్లలో ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం లభిస్తోంది. ఇతర జిల్లాలతో బేరీజు వేసుకుంటే ఇక్కడనే ఒక్కో టన్నుపై సుమారు రూ.5వేల నుంచి రూ.10వేల లోపు ఆదాయం రైతులకు దక్కుతుంది. ఇదంతా ముఖ్యమంత్రి జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి చలువేనని చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డిలు చెబుతున్నారు. దశాబ్దాల కాలంగా చీనీ కాయల కొనుగోలులో వ్యాపారులు స్యూట్ పాటిస్తున్నారు. అంటే ఒక రైతు 10 టన్నులకు రెండు టన్నులు ఉచితంగా వ్యాపారులకు అప్పగించాల్సి వచ్చేది. దీని వల్ల సాగురైతుకు నష్టం అని తెలుస్తోంది. ఈ దళారి వ్యవస్థను రూపుమాపేందుకు చీనీకాయల రైతులు స్యూట్ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన జగన్ స్యూట్ నివారణ కోసం అధికారులకు దశాదిశా నిర్దేశించారు. ప్రస్తుతం ఎలాంటి స్యూట్ లేకుండా గ్రేడింగ్ ఆధారంగా చీనీకాయల క్రయ విక్రయాలు సాగుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు కూడా ఇక్కడికి వస్తుండటంత చీనీ రైతులకు కాలం కలి సొచ్చినట్టుగా చెప్పవచ్చు. ఈ క్రమంలో పులివెందుల వ్యవసాయ మార్కెట్‌లో సుమారు రూ.4.79కోట్ల వ్యయంతో దాదాపు 6వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో జెంబోషెడ్‌ను ఏర్పాటు చేశారు. గత ఏడాది ఏప్రిల్ 16వ తేదీన చీనీ కాయల క్రయ, విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆ రోజే టన్ను ధర రూ.42.50వేలు పలకడం రైతులు అదృష్టంగా బావించారు. కాయ నాణ్యతగా ధర నిర్ణయిస్తారని రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం చీనీకాయలకు ఆశించినస్థాయిలో రైతుకు గిట్టుబాటు ధర కలుగుతోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ చిన్నప్ప కోరారు.

దశావతారాల కథా వైభవమే భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: దశావతారాల కథా వైభవమే భాగవత సప్తాహమని పీసీసీ మీడియా తులసిరెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని శ్రీకృష్ణాలయంలో భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగవతం అనేది అద్భుతమైన విజ్ఞాన అమృత బాండాగారమన్నారు. మోక్షాన్ని ప్రసాదించడమే భాగవతం ప్రత్యేకత అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించినా భాగవతం కథ విన్నా చదివినా మోక్షం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఈ భాగవతాన్ని వ్యాసమహర్షి తన కుమారుడు సుతమహర్షికి వినిపించారని, తర్వాత సుతమహర్షి గంగానది తీరాన హరిచిత మహర్షికి వివరించారన్నారు. హరిచిత మనుమడు పాండవ మధ్యముడు అర్జునుడు కూడా వివరించడంతోనే మోక్షం లభించిందని అనేక ఇతిహాసాలు తెలిపాయన్నారు. కావున లోకకల్యాణం కోసం భాగవత సప్తాహం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుం దన్నారు. ఇటువంటి భక్తి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లాల పంపిణీ నోటిఫికేషన్ రద్దు చేయాలి :సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు అనుబంధ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కృష్ణా జలాల పునర్ పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి ప్రజాపక్షం కన్వీనర్ గోసెట్టి రమణయ్య మాట్లాడుతూ కృష్ణ నీటి కేటాయింపుల పంపిణీని బ్రిజేష్ కుమార్ ట్రిబునల్కు అధికారం కలిపిస్తూ ఇవ్వడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తున్నదని కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రైతుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఈ నిర్ణయం అక్రమము చట్టవిరుద్ధమని ఇది కేవలం ఎన్నికల ముందు తెలంగాణ ఓట్లు సీట్ల కోసం ఆడుతున్న నాటకమని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి అఖిలపక్షంతో ఢిల్లీలో పోరాటం కొనసాగించాలని లేకపోతే జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారని ఈ నిర్ణయం వల్ల రాయలసీమలోని భూములన్ని ఎడారిగా మారిపోతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి శ్రీరాములు, ఏఐటిసి ఏవి శివరాం, కార్యవర్గ సభ్యులు బివి శ్రీనివాసులు, సిపి పుల్లయ్య, టిడిపి నాయకులు ఎం ప్రభాకర్, టిడిపి యువ నాయకులు రఫీ, ఎంఎస్పి ఏరియా అధ్యక్షుడు భాస్కర్, డిఎస్పి ఏరియా అధ్యక్షుడు నాగార్జున, ఏఐఎస్ఎఫ్ నాయకులు సునీల్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ హాస్టల్స్‌లో, గురుకులాల్లో, కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించే విధంగా కృషి చేయాలని పిడియస్ యు జిల్లా నాయకులు జి.శ్రీనాథ్, ఓ.విశ్వనాథ్‌లు డిమాండ్ చేశారు. ఒంటిమిట్ట మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల కోసం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని,గత 6 నెలల నుండి పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు రాకపోవడంతో వసతి గృహ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం కోసం ప్రభుత్వం స్పందించి సన్నబియ్యం సరఫరా చేయాలన్నారు. వసతి గృహాల విద్యార్థినిలకు రక్షణ కల్పించే దానికై సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్, మేట్రిన్, కుక్, కమాటి, వాచ్ మెన్ పోస్టులను శాశ్వత ప్రాతిపాదికన భర్తీ చేయాలని, అద్దె భవనంలో నడుస్తున్న వసతి గృహాలు సొంత భవనాల్లో నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు నాయకులు బాలాజీ, భాస్కర్, రామ్మూర్తి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుస్తుల వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కార్యాలయంలో ఆదివారం దివ్యాంగులకు దుస్తులను వితరణ అందించారు. దివంగతనేత, డాక్టరు ఇసి గంగిరెడ్డి స్మారకార్థం ఆయన కుమారుడు డాక్టర్ దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి న ఈసీ విశ్వనాథరెడ్డి మాటాల్డుతూ దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు స్వస్థత చేకూర్చి, మరణానికి చేఉవలో ఉన్న రోగులను కూడా తన హస్తవాసి ద్వారా బతికించిన వైద్య బ్రహ్మ ఇసి గంగిరెడ్డి అని కొనియాడారు. ఆయన సేవలు చిన్నారుల హృదయాలల్లో చిర స్మరణీయంగా నిలిచాయన్నారు. ప్రతి ఏటా వికలాంగులకు ఏదో రూపంలో సహాయ సహకారాలను అందిస్తున్న ఈసి గంగిరెడ్డి కుమారుడి దినేష్‌రెడ్డి సేవలను వికలంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి ప్రశంసిచారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, లింగాల మండల వికలాంగుల సమాఖ్య అధ్యక్షుడు నాగేశ్వ రరెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, లింగమయ్య, ప్రసాద్, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయు ఆధ్వర్యంలో నవోదయ గ్రాండ్ టెస్ట్ నిర్వహణ

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని ఎస్టియు ప్రాంతీయ కార్యాలయంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు ఏ జయరామిరెడ్డి ఆధ్వర్యంలో నవోదయ గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ గ్రాండ్ టెస్టులో కాశినాయన, పోరుమామిళ్ల, కలసపాడు మండలాల నుంచి 25 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది. వీరిలో 20 మంది తెలుగు మీడియం, 5 మంది ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ విధమైన గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం వల్ల పిల్లలో పోటీతత్వం పెరగడమే కాక అవగాహన కలుగుతుందని ఇలాంటి గ్రాండ్ టెస్ట్ నిర్వహించి నందుకు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు రీజినల్ కన్వీనర్ కె. పుల్లయ్య, రీజనల్ కో- కన్వీనర్ కె. వెంకటసుబ్బయ్య, మండల ప్రధాన, ఆర్థిక కార్యదర్శు లు జి.శ్రీనివాసులు, ఎస్.అబ్దుల్ హుస్సేన్ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, రమణారెడ్డి, జి.తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

జలదీక్ష చేసిన మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువనాయకులు కొండారెడ్డిలు కామనూరులోని కుందూనది వద్ద జలదీక్ష చేపట్టారు. పట్టణంలోని శివాలయం సర్కిల్ నుండి 600మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కామనూరులోని కుందూనది వరకు ర్యాలీగా వెళ్లి జలదీక్ష చేపట్టారు. ఈ సంధర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ సత్యం వధ, ధర్మం చెర గంగమ్మ సాక్షిగా ధర్మమే గెలుస్తుందని అన్నారు. వైకాపా ప్రభుత్వం అరాచకాలను, దౌర్భాగ్య పనులను చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక గంగతో శుద్ధి చేయాలన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టారని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చిరవకు న్యాయమే గెలుస్తుందన్నారు. దేశం మొత్తం చంద్రబాబుకు మద్దతు ఇస్తోందన్నారు. ఈ జలదీక్షలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి, నాగమునిరెడ్డి, తేదేపా మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, రాజుపాళెం మండల మాజీ అధ్యక్షులు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, అమీర్, టప్పా మహబుబ్‌బాషతో పాటు వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న అతికారి దినేష్

విశాలాంధ్ర-సిద్ధవటం: రాజంపేట నియోజకవర్గంలో జనసేన కండువా వేసుకు న్నప్పటి నుండి నిస్వార్థమైన జన సైనికుడిగా పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషిగా రాజంపేట నియోజకవర్గంలో తన సేవలను అందిస్తూ, జనసైనికులకు ఎక్కడ కష్టం ఉన్న నేనున్నానంటూ కార్యకర్తల కు భరోసా ఇస్తూ అధికార పార్టీ కేసులు పెట్టినా తాను ముందుండి ఆ సమస్యలకు పరిస్కారం చూపుతూ కార్యకర్తల్లో చైతన్యం కలిగిస్తున్న యువ నాయకుడు అతికారి దినేష్.అంతేగాక అతికారి దినేష్ ఒక రాజకీయ కుటుంబం దినేష్ తల్లి అతికారి మంజులమ్మ గతంలో సిద్ధవటం గ్రామపం చాయతీలో రెండుసార్లు సర్పంచ్ గా, ఒకసారి జెడ్పిటిసిగా,ప్రస్తుతం సిద్ధవటం ఎంపీటీసీ గా కొనసాగుతున్నారు.దినేష్ తండ్రి అతికారి వెంకటయ్య రాజంపేట నియోజకవర్గంలో టీడీపీకి తన విస్తృత స్థాయిలో సేవలను అందించారు.తన సొంత గ్రామం సిద్ధవటంలో ప్రజలకు ఎ కష్టం వచ్చిన తన దృష్టికి వచ్చిన వెంకటనే ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తూ గ్రామస్తుల ప్రశంసలు పొందుతున్నారు.అతికారి వెంకటయ్య తనయు డు అతికారి దినేష్ రాజంపేట ఎమ్మెల్యే అయితే రాజంపేట అభివృద్ధి పూలబాటవుతుందని సాక్షాత్తు ప్రజలు అనుకుంటున్న మాట.రాయలసీమ ప్రాంతంలో జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్ర కార్యక్రమం ఏర్పాటుకు అధికార పార్టీ భయంతో ఎవరు ముందుకు రాకపోవడంతో జనసేన పార్టీ మీద ఉన్న అంకితభావంతో కార్యకర్తలకు భరోసా ఇస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ మధ్య కాలంలో జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్ర కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడానికి తన వంతు సహాయాన్ని అందించి అతికారి కుటుంబం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఒక నిస్వార్థమైన జనసైనికు డిగా పార్టీలో తనకంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని రాయలసీమ ప్రాంత నాయకుడిగా అతికారి దినేష్ దక్కించుకున్నా డు. ఓ ప్రక్క చిన్నపాటి గొడవలతో మన స్పర్ధలు తెచ్చుకొంటున్న పార్టీ కార్యకర్తల మధ్య ఇబ్బందులు ఉన్నా పెద్దమనిషి పాత్ర పోషిస్తూ కార్యకర్తలకు మధ్య సమన్వయాన్ని ఏర్పాటు చేస్తూ పార్టీ క్యాడర్ని పెంచుకుంటూ సైనికుడిగా తనకంటూ ఏమి ఆశించకుండా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా వెళ్తున్నారు.వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పరుస్తూ ఆయన పైన మాటల దాడులు చేయించిన లెక్కచేయకుండా తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు అనుగుణంగా పవన్ కళ్యాణ్ అన్నయ్య అని అభిమానంగా పిలుచుకుంటూ తనకు తమ్ముడుగా నిలుస్తున్న నాయకుడు జనసేన పార్టీలో ఉండడం రాజంపేట సమస్యలు తీరుస్తారని ప్రజలు నమ్మకంగా ఉన్నారు. నియోజకవర్గ స్థాయిలో అతికొద్ది కాలంలోనే ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని రాజంపేట నియోజకవర్గంలో రాజకీయంగా ఒక స్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు యువ నాయకుడు అతికారి దినేష్.జనసేన పార్టీ అధిష్టానం దృష్టికి చాలామంది రాజకీయ మేధావులు ఈ విషయాన్ని తెలియపరిచారు. పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉన్న నాయకులలో ఏ స్వార్థం లేకుండా పనిచేస్తున్న యువ నాయకుడు అతికారి దినేష్ కూడా ఉన్నారని ఇటువంటి యువ నాయకుడు ముందుంటే రాజంపేట అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకుంటున్నారు.

అంతిమ విజయం చంద్రబాబుదే: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: స్కిల్‌స్కామ్ కేసులో అంతిమ విజయం చంద్రబాబుదేనని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి స్పష్టంచేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా దీక్ష చేపట్టిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కిల్‌డెవలప్‌మెంటు కేసులో ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకపోయినా జగన్ కక్షపూరిత రాజకీయాలతో చంద్ర బాబును అనసరరంగా జైలుకు పంపించారన్నారు. స్కామ్ జరగలేద న్నది అక్షర సత్యమన్నారు. చంద్రబాబుపై వచ్చిన ఆరోపణల నేపథ్యం లో సిఐడి పోలీసులు కూడా ఆధారాలు చూపలేక అవస్థలు పడుతున్నా రన్నారు. ఇదంతా సీఎం జగన్ కనుసన్నలల్లోనే జరిగిందని ప్రజలు కూడా ఆరోపిస్తున్నారన్నారు. శనివారం చంద్రబాబుకు సంఘీభావంగా చేపట్టిన కాంతితో క్రాంతి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఓటమి భయంతోనే సీఎం జగన్, మంత్రులు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారన్నారు. కక్షపూరిత రాజకీయాలకు కూడా కాలం చెల్లిందన్నారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ రాష్ట్రమంతటా విజయదుందుబి మోగిస్తుం దని ధీమా వ్యక్తంచేశారు. ఇక వైసీపీ పతనం కూడా ఖాయమైందని, ఈ విషయా న్ని ప్రజలు త్వరలో ప్రజలు నిరూపిస్తారని బిటెక్ రవి పునరుద్ఘాటించారు.

నూర్ బాష్ దూదేకులను నిర్లక్ష్యం చేస్తే సహించం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దూదేకులను రాజకీయంగా నిర్లక్ష్యం చేస్తే రానున్న ఎన్నికల్లో నిలదీస్తామని నూర్ బాషా దూదేకుల సంక్షేమం సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పగిడాలా పెద్దన్న అధ్యక్షతన సుంకేసుల బాదుల్లా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో 2 లక్షలు జనాభా ఉన్నప్పటికీ గుర్తింపు గల పదవులు ఏ పార్టీలలో లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లుగా చూస్తున్నారే తప్ప రాజకీయ పదవుల్లో అవకాశం కల్పించడం లేదని వాపోయారు. ఎన్నికలల్లో హామీలు ఇచ్చి తర్వాత మోసం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో నూర్ బాష్ ప్రజలను చైతన్యపరిచే విధంగా దూదేకుల సంఘం పిలుస్తోంది రా అనే కార్యక్రమాన్ని త్వరలో కడప నగరం నుండి అన్ని డివిజన్లు తిరిగి తరువాత జిల్లా అంతటా పూర్తి చేసుకొని ఒక మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగూరు కుళాయిప్ప, ప్రధాన కార్యదర్శి ఆర్ సిద్దయ్య, అన్నమయ్య జిల్లా సెక్రటరీ మహ్మద్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగని ఉద్యమం..26వ రోజుకు చేరిన దీక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలోని శివాలయం సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువనాయకులు కొండారెడ్డిల ఆధ్వర్యంలో 26వ రోజు 250మందితో నిరాహారదీక్షలు చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కక్షపూరిత ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే అంధకారంలోకి నెట్టివేస్తారన్నారు. ప్రభుత్వ కక్షలో భాగంగా చంద్రబాబును జైల్లో పెట్టారని అన్నారు. చంద్రబాబు త్వరలోనే బయటికి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ దీక్షలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ వైస్‌చైర్మెన్ చౌడం వెంకటకొండయ్య, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరి సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తేదేపా మాజీ పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆప్కాబ్ ఆధ్వర్యంలో ఏకో పార్క్ అభివృద్ధి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: యర్రగుంట్ల రోడ్డులోని ఎకో పార్క్ అభివృద్ధికి ఆప్కాబ్ ఆధ్వర్యంలో చేపడు తున్నట్లు ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి పేర్కొన్నారు. ఆదివారం ఎకో పార్కును ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి ఫారెస్ట్ అధికారులతో పరిశీలించారు. ఆప్కాబ్ ఆధ్వర్యంలో ఏకోపార్క్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆప్కాబ్ ద్వారా పార్కులో కొన్ని అభివృద్ధి పనులు కొరకు ఫారెస్ట్ అధికారులతో కలిసి స్థలం పరిశీలించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ మల్లెల రాజారాంరెడ్డి, ఫారెస్ట్ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్, పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని నంద్యాల రోడ్డులో ఉన్న విఆర్ జూని యర్ కళాశాల ఆవరణలో ఎస్ఎల్ఆర్ హాస్పిటల్ వైద్యులు రామ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినది. వందలాదిమంది వైద్య శిబిరానికి వచ్చి వివిధ రకాల పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. ఈ సంద ర్భంగా వైద్యులు రామ అనిల్ కుమార్ రెడ్డి కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రతివారం మైదుకూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నా మన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్త పరీక్షలతో పాటు ఈసిజి తదితర పరీక్షలను ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి కళాశాల కరస్పాండెంట్ ఎస్.వెంకట రాముడు, ప్రముఖ న్యాయవాది కే.శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ బి.తిరుమలేష్, సామాజిక కార్యకర్త చెన్నకేశవ, రాము సహకరించారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

జనసైనికుడిపై దాడి అమానుషం

విశాలాంధ్ర-పీలేరు: జన సైనికుడి పై దాడిని పూర్తిగా ఖండి స్తున్నామని చిత్తూరు జిల్లా ఉమ్మడి జనసేన పార్టీ కార్యదర్శి కలపరవి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాటలాడుతు పలమనేరులో వైయస్సార్ పార్టీ గడపగడప కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేని వెంకటేష్ గౌడ్ ను జనసేన మండల ప్రధాన కార్యదర్శి మధుబాబు ఇంటి దగ్గరికి వెళ్లడం తో అక్కడ ఎమ్మెల్యే నుఈ ప్రభుత్వంలో ఇల్లు ఇచ్చామన్నారు కదా మరి నాకు జాగా ఎక్కడున్నదో చూపిమని నిలదీయడంతో వారి దగ్గర సమాధానము లేక వాళ్లే వాళ్లే ఆజాగాను అమ్ముకోవడం జరిగింది దీనికి జనసేన పార్టీ నాయకుడు నిలదీయగా అతనిపై వైయస్సార్ పార్టీ నాయకులు అతి దారుణంగా అతని కొట్టి గాయపరచారన్నారు. అతని పరిస్థితి విషమంగా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మొరిగిన వైద్యం అందించామన్నారు. చిత్తూరు జిల్లా ఉమ్మడి జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి, పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గజేంద్ర, హరీష్ మొదలగున నాయకులందరూ తీవ్రంగా ఖండించారన్నారు.

వరల్డ్ కప్ హోరు...బెట్టింగ్ జోరు!

ఆదివారం మ్యాచ్‌లో జోరుగా బెట్టింగ్- రూ.1 కోటి రూపాయలు చేతులు మారినట్లుగా అంచనా
వరల్డ్ కప్ క్రికెట్ టోర్నీ 45 రోజులకూ బెట్టింగ్ సన్నాహాలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలవ్యాప్తంగాచాపకింద నీరులా క్రికెట్ బెట్టింగ్ విస్తరిస్తోంది. ఎక్కడికక్కడ గుట్టు చప్పుడు కాకుండా జోరుగా క్రికెట్ బెట్టింగ్ సాగుతోంది. ప్రధానంగా యువత ఈ ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.లక్షలాది రూపాయలు బెట్టింగ్ కాసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు.వరల్డ్ కప్ ఆరంభంతో ఓవైపు క్రికెట్ ప్రియుల హెూరు కనిపిస్తుందటే మరోవైపు బెట్టింగ్ రాయుళ్ల జోరు కూడా అదే స్థాయిలో ఊపందుకుంది. ఆదివారం జరిగిన ఆస్ట్రేలియా ఇండియా మ్యాచ్ కు దాదాపుగా రూ.1 కోటి రూపాయలు చేతులు మారినట్లుగా సమాచారం. కొందరైతే తమ వద్ద ఉన్న బంగారు వస్తువులను తాకట్టు పెట్టి బెటింగ్‌లకు పాల్పడుతుండటం విస్మయం కలిగిస్తోంది.గాలివీడు మండలంలోని ప్రధాన పట్టణంతో పాటు పలు గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతోందని తెలుస్తోంది.ఆయా ప్రాంతాలలో పోలీసుల నిఘా కూడా అంతంత మాత్రంగా ఉండటంతో బెట్టింగ్ రాయుళ్లు చెలరేగిపోతున్నారు. సోషల్ మీడియా,టెక్నాలజీ కూడా తగినంతగా అందుబాటులో ఉండటంతో బెట్టింగ్‌రాయుళ్లకు మరింత కలిసి వస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ కప్ టోర్నీ 45 రోజుల పాటూ జరుగుతున్నందున క్రికెట్ మ్యాచలకు సంబంధించి బెట్టింగ్ సన్నాహాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయని వినికిడి.మండలంలో బెట్టింగ్ వ్యవహారం అంతా సెల్‌ఫోన్ ద్వారానే సాగుతోంది.ఎక్కడా బయట గుంపులుగా లేకుండా ఇళ్లలో నుంచి ఎవరికి వారు చేతిలో మొబైల్ ఫోన్, బ్యాంకు ఖాతా నుంచి ఆన్‌లైన్‌లో నగదు బదిలీ చేస్తున్నారు.టెస్ట్ మ్యాచ్‌లకన్నా గంటల వ్యవధిలో ఫలితం వచ్చే వన్డే, టీ20 క్రికెట్ మ్యాచ్‌లు జరిగేటప్పుడు బెట్టింగులు జోరుగా సాగుతుంటాయి. గతంలో మ్యాచ్ ఎవరు గెలుస్తారన్న దానిపై ఒకేసారి పందెం కాసేవారు. కానీ వన్డే మ్యాచ్ లు,పొట్టి ఫార్మేట్ (టీ20) క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహణ ప్రారంభం అయిన తరువాత బాల్ టు బాల్, ఓవర్ టు ఓవర్‌కి పరుగులు, వికెట్లు తీయడంపై పందేలు కాస్తున్నారు.యువత బెట్టింగ్‌లతో జీవితాలను నాశంనం చేసుకోకుండా అడ్డుకట్టవేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్త కుంట మాయం

విశాలాంధ్ర- రామసముద్రం: కొత్త కుంటమాయమైంది అంటూ మండలంలోని వూలపాడు పంచాయతీ దిన్నెపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలోని ఉలపాడురెవిన్యూ పరిధిలో 12 ఎకరాల 53 సెంట్లు విస్తీర్ణంలో కొత్త కుంట ఉంది నేడు పూర్తిగా ఆక్రమణ కు గురై తన స్వరూపాన్ని కోల్పోయింది. కుంటను చదును చేసి పంటపొలాలుగా మార్చుకున్నారు. ఇదేమని ప్రశ్నించే నాథుడే కరువయ్యాడు కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు నిమ్మకు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష స్పందించి ఆక్రమణలపై ఉక్కు పాదం మోపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి : ఆర్టీసీ బస్సు లారీ ఎదురెదురు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం జరిగిన ఘటనకు సంబంధించి మదనపల్లి రూరల్ పోలీసులు, బాధితుల కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె సీటీఎం రోడ్డు లోని తట్టివారిపల్లి జంక్షన్‌లో లారీ, బస్సు ఎదు రెదురు ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం జరిగిన ఈ ప్రమాదంలో వాల్మీకిపురానికి చెందిన ఆదినారాయణ, మదనపల్లెకు చెందిన లలితమ్మతో పాటు ఆర్టీసీ బస్సు డ్రైవర్ రెడ్డప్ప గాయపడ్డవారిలో ఉన్నారు. క్షతగాత్రులను108 సిబ్బంది మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించగా కోలుకుంటున్నారు.

చిన్న చిన్న పరిశ్రమలతోనే ఆర్థిక అభివృద్ధి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : చిన్న చిన్న పరిశ్రమలతోనే మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంకల్ప సప్తహ కార్యక్రమంలో భాగంగా ఆదివారం లక్కిరెడ్డిపల్లి స్వయం సహాయ సంఘాల మహిళ సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలలో చేరిన మహిళలు ముందు పరిస్థితి ఏ విధంగా ఉన్నది రాబోయే ఐదు సంవత్సరాల్లో వారు అనుకుంటే లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలని ఆయన వివరించారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని కుటుంబ పోషణతో పాటు ఆర్థిక అభివృద్ధి చెందవచ్చన్నారు. ప్లాస్టిక్ బాక్సులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ట్రేలు, ఆయిల్ పెయింటింగ్, ఇండ్లు, వివిధ రకాలైన వస్తువులు పెట్టుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎస్బిఐ మేనేజర్ చంద్రశేఖర్, వెలుగు ఏపీఎం నిరంజన్, ఎస్బిఐ కౌన్సిలర్ పవన్ కుమార్, సీసీలు రెడ్డి బాబు, సుబ్బరాయుడు, రాజన్న, సయ్యద్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, పాల్గొన్నారు.

పూలింకుంటలో పొలిమేర దేవర

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పూలికుంట గ్రామంలో పూలికుంట-కొర్లకుంట గ్రామాల సరిహద్దు దేవర చెలిమి వంకలో వెలసిన పొలిమేర గంగమ్మకు గ్రామస్తులు దేవరును ఘనంగా నిర్వహించారు.ఆదివారం రెడ్డివారిపల్లి బండమీద పల్లె గుంటికాడ పల్లెల్లోని నడవీధి గంగమ్మలకు పూజలు చేసి మూడు పల్లెల ప్రజలు గ్రామోస్తవంగా దేవర చెలిమి వంకకు చేరి పొలిమేర గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు.గ్రామస్థులు అందరూ సామూహికంగా వనబోజనం విందు ఆరగించారు.

థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శించిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర- మదనపల్లి: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్‌లో మెకానికల్ విభాగ ము లో బి.టెక్ రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు ఇండస్ట్రీ విసిట్ లో భాగంగా ప్రొద్దుటూరు లోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లలో ఇదీ ఒకటి అని, ఇందులో విద్యుత్ ను తయారుచేసే విధానాలను అక్కడ ఉన్న సాంకేతిక పరికరాలను చూసి విద్యార్థులు అవగహన పెంచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇందులో 210 మెగావాట్లు గలవి 5 యూనిట్లు, 600 మెగావాట్లు గలవి 1 యూనిట్ కలిగి ఉన్నాయని ఈ ఐదు ప్లాంట్ లను విద్యార్థులు సందర్శించినట్లు ఆయన అన్నారు. విద్యార్థుల కు విద్యుత్ ఉత్పత్తి పై ప్రాక్టీకల్ గా వారు గ్రహిస్తే వారి భవిష్యత్ కు ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల తో పాటు అధ్యాపకులు రాజేష్ మరియు రఘు లో ఇందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు.

నిజాయితీని నిర్బంధించడం దారుణం : టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఒక్క ఆధారం కూడా లేకుండా నిజాయితీని నిర్బంధించడం దారుణమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాధ నాయుడు వైసిపి అరాచక ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేట్ టిడిపి పార్టీ ఆదేశాల మేరకు బాబుకు తోడుగా ఒక అరాచక నియంత పై పోరాటం మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలు కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. రిలే నిరాహార దీక్షలు ప్రారంభించి ఆదివారానికి 26వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ ధర్మానికి ఆదర్మానికి జరుగుతున్న న్యాయపోరాటంపై భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో నేడు సోమవారం అద్భుతమైన తీర్పు రానున్నదన్నారు. చంద్రన్న కాంతితో భవిష్యత్తులో రాష్ట్రంలో అన్ని రంగాలలోనూ వెలుగులు ప్రకాశించనున్నాయన్నారు. వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్య మయ్యాయన్నారు. జగన్ నీకిక చీకటి రోజులేనన్నారు. వైసిపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. మాచినేని విశ్వేశ్వరనాయుడు, పులెల రమేష్ బాబు, కమతం నాగరాజు, నాయుడోరి రమణ, కొమ్మా శివ,మద్దిన గిరినాయుడు, పోకల మణి, యర్రగుండ్ల జయప్రకాష్, దుద్యాల అనిత దీప్తి, జయచంద్ర, రహీదు ఆకేపాటి సుకుమార్ రెడ్డి, గుర్రంపాటి మణి, రామచంద్రయ్య తదితరులు నిరాహార దీక్షలో కూర్చుని వైసిపి అరాచక ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

23 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 23 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 23 మందికి ఆపరేషన్లు చేశారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.అలాగే కంటి ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారి వెంట ఉండే వారికి భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా,కంటి ఆస్పత్రి కోశాధికారి శివప్రసాద్ రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలీ రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటా

విశాలాంధ్ర - రామాపురం : తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని రాయచోటి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సురకవాండ్ల పల్లెలో ఆదివారం అనారోగ్యం తో బాధపడుతున్న బంకు బసిరెడ్డి , వెంకటరెడ్డి ,నర్సారెడ్డి లను మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పరామర్శించారు. అంతకమునుపే ఆ గ్రామస్తులు గజమాలతో రమేష్ కుమార్ రెడ్డి ని సన్మానించారు.ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని రాబోయే ఎన్నికల్లో తప్ప కుండా టిడిపి విజయం సాధిస్తుంద చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తంచేశారు.ఆయనతో పాటు క్లస్టర్ ఇంచార్జి రామకృష్ణ గౌడ్ నాగ బసిరెడ్డి, గోపాల్ రెడ్డి, చిన్నకృష్ణ, నారాయణ, రమణ నాగయ్య కృష్ణారెడ్డి రామిరెడ్డి జీవన్ రెడ్డి ,విశ్వనాథ, వెంకటసుబ్బయ్య రాజారెడ్డి కోటిరెడ్డి సుధాకర్ రెడ్డి వేదాంత రెడ్డి లోకనాథ్ రెడ్డి రఘురామ,షసిదర్ రెడ్డి పాల్గొన్నారు

పూర్వ విద్యార్థి ధర్మ నాయక్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: యూపీఎస్ సి నిర్వహించిన పరీక్షల్లో ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ లో ఎంపికైన రాయచోటి శ్రీ దేవపట్ల హరినాథ్ రెడ్డి డిగ్రీ కాలేజ్ పూర్వ విద్యార్థి బి.ధర్మ నాయక్ ను ఆ కళాశాల కరస్పాండెంట్ మరియు టీటీడీ గోశాల మెంబర్ దేవపట్ల రామ సునీల్ రెడ్డి ఆదివారం కాలేజ్ లో ఘనంగా శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ డి హెచ్ ఆర్ కరెస్పాండెంట్ మరియు టిటిడి గోశాల మెంబర్ డి.రామ్ సునీల్ రెడ్డి మాట్లాడుతూ....కేంద్ర ప్రసార సమాచార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిజామాబాద్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ గా బి.ధర్మ నాయక్ విధులు నిర్వహిస్తున్నారన్నారు. తమ కళాశాలలో చదువుకొని ఉన్నత ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంకా బాగా పనిచేసి ఉన్నత స్థాయికి అధిరోహించాలన్నారు. అందులో భాగంగా బి ధర్మ నాయక్ ను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మానంలో ఎస్ డిహెచ్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డప్ప రెడ్డి, ఇంచార్జి జనార్దన్ రెడ్డి, కళాశాల సిబ్బంది పీరా, రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగులుకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి మండల పరిధిలోని గొర్లముదివేడు గ్రామ పంచాయతీ బాలి రెడ్డిగారిపల్లె సమీపంలో పొలం వద్ద పందుల కోసం తీసిన విద్యుత్ తీగలు తగులుకొని చిన్నికృష్ణ (60)అనే వ్యక్తి మృతి చెందగా గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని సమీపంలోని గుట్టల్లో పడేసిన సంఘటన వారం రోజుల తరువాత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాయచోటి అర్బన్ పోలీసుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే.... బాలిరెడ్డిగారిపల్లికి చెందిన ఆంజనేయులు పొలం వద్ద వేరుశనగ పంటపై అడవి పందులు దాడులు చేస్తున్నాయని రక్షణ కోసం పొలం చుట్టూ విద్యుత్ తీగలు తగిలించాడు. అదే సమయంలో అటుగా వెళ్లిన చిన్ని క్రిష్ణ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు పందుల కోసం తీసిన విద్యుత్ తీగలు తగులుకొని మృత్యువాత పడ్డాడు. విషయం బయటకు తెలిస్తే తనకు ఇబ్బందులు తప్పవని ఆలోచించిన ఆంజనేయులు గుట్టుచప్పుడు కాకుండా మరో వ్యక్తి భార్గవ్ సహాయంతో విద్యుత్ తీగలు తగులుకొని మృతి చెందిన చిన్నికృష్ణ మృతదేహాన్ని పొలానికి సమీపంలోని గుట్టల్లో పడవేశారు. గత నెల 29వ తేదీన జరిగిన ఈ సంఘటన గురించి ప్రమాదానికి కారణమైన ఆంజనేయులు భయంతో శనివారం రాయచోటి పోలీస్ స్టేషన్ వచ్చి లొంగిపోవడమే కాకుండా జరిగిన సంఘటన గురించి పోలీసు అధికారులకు తెలియజేశారు.ఈ మేరకు అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పాడయిపోయిన మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించేందుకు వీలు కాకపోవడంతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు

లంకెబిందెలు ఇస్తామంటూ రూ.2.5 లక్షల కుచ్చుటోపీ

విశాలాంధ్ర-పీలేరు: తమ దగ్గర 21 లంకె బిందెలున్నాయి. మీకు ఇస్తామంటూ రెండున్నర లక్షల రూపాయలు తీసుకొని పక్కింటి మహిళకు మోసం చేసిన ఘటన పీలేరు పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డుమార్గం నూనె విత్తుల కర్మాగారం ఎదురుగా ఉన్న రేపన వసంతమ్మ దగ్గర పక్కింటికి చెందిన మల్లిక, ఆమెకు మారులు నాగేంద్ర, బాలరాజు,కోడలు ప్రసన్న నలుగురు వసంతమ్మతో అక్కదేవతలకు పూజలు చేస్తుంటే మాకు 21లంకె బిందెలు దొరికాయి అందులో మీకు వాటా ఇస్తామంటూ మూఢ నమ్మకంతో నమ్మించి 21వేల రూపాయలు కావాలని కోరగా వసంతమ్మ నమ్మి డబ్బులు ఇచ్చానని,మరునటి రోజు ఉదయం 51ఇవ్వాలని కోరగా వసంతమ్మ ఇంట్లో భర్తకు పిల్లలకు తెలియకుండా ఇచ్చిందని అలా పలుమార్లు సుమారు 2,50,000 రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇచ్చి మోసపోయానని వసంతమ్మ ఆరోపించింది.ఆఖరికి ఈ పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు చేరిందని, పోలీసులు కూడా మల్లిక వారి కుటుంబ సభ్యులకుపిలుచి వసంతమ్మ డబ్బువెనక్కి ఇవ్వాలని అన్నారని వసంతమ్మ ఆరోపించారు.గత ఎనిమిది నెలలుగా డబ్బు ఇవ్వకుండా వాయిదాలు వేస్తున్నారని వసంతమ్మ తన గోడును వెళ్లగక్కింది.

విద్యుత్ వైర్లు తాకి బీహార్‌కు చెందిన కార్మికుడు మృతి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణం కోటపల్లె వెళ్లే మార్గమధ్యంలో బీహార్ చెందిన యువకుడు ఓఇంటి నిర్మాణం పనులు జరుగుతుండగా అక్కడ పనిచేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తాకి మృతి చెందిన సంఘటన పీలేరు పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు బీహార్ రాష్ట్రం మదేపురా జిల్లా ఆఖరి గ్రామం చెందిన యువకుడు అన్వర్ తన తోటి కార్మికులతో రోజు లాగే,భవన నిర్మాణ కార్మికుల తోపాటు కోటపల్లె వెళ్లే మార్గంలో ఓఇంటి నిర్మాణం జరుగుతుండగా అక్కడ పని చేస్తూ ప్రమాదవశాత్తు ఆదివారం విద్యుత్ తీగలు తాకి మృతి చెందాడు. సమాచారంతెలుసుకున్న పీలేరు ఎస్ఐ నరసింహుడు తమ సిబ్బందితో ఘటనా స్థలం చేరుకొని జరిగిన ఘటనపై వివరాలు సేకరించి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పూర్తివివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సిఉంది.

పలు శుభకార్యాలలో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆదివారం మధ్యాహ్నం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్ లక్ష్మీపురం లో పెరికల రెడ్డన్న మనవడు శశ్విత్ రాయల్ జన్మదిన వేడుకల్లో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా చిన్నమండం మెయిన్ బజార్ కు చెందిన జనాబ్ షేక్ ఫకృద్దీన్ బాషా గారి కుమార్తె వివాహం రాయచోటి పట్టణం రింగ్ రోడ్డులో సుధ కన్వెన్షన్ హాల్లో జరిగిన వేడుకలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఆదివారం మధ్యాహ్నం రాయచోటి పట్టణం ఏఎనఎబీ ఫంక్షన్ హాల్లో జరిగిన అలీమాబాద్ వీధికి చెందిన రిటైర్డ్ మున్సిపాలిటీ ఉద్యోగి అన్వర్ బాషా కుమారుడు ఇమ్రాన్ బాషా వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

గుర్రం జాషువా అవార్డు గ్రహీతకు అభినందన సభ

విశాలాంధ్ర-పీలేరు: గుర్రం జాషువా జాతీయస్థాయి జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ఖాదర్ బాష షేక్ కు పీలేరులో అభినందన కార్యక్రమం చేశారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఎంపిక చేసి గత నెల 24న హైదరాబాదులో గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని, జాతీయ స్థాయి జీవిత సాఫల్య పురస్కారాలను ప్రధానం చేశారు. అవార్డు అందుకున్న వారిలో అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, అంతర్జాతీయ బహుభాషా రంగస్థల, టివి, సినీ కళాకారుడు ఖాదర్ బాష షేక్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి స్థానిక విఎస్ నర్తనశాలలో షైన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఖాదర్ బాష బాల నటుడిగా నటన జీవితాన్ని ప్రారంభించి అంచలంచెలుగా బహుభాషా అంతర్జాతీయ కళాకారుడి స్థాయికి ఎదిగి తన సొంత ఊరికి వన్నె తెచ్చారని అన్నారు. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలన్న లక్షణాలు ఖాదర్ బాషాలో మెండుగా ఉన్నాయని వారు ప్రశంసించారు. పీలేరు లాంటి చిన్న ప్రాంతంలో ఆయన ఉంటున్నా విశ్వ ఖ్యాతి చెందిన దేశాల్లోనే కాకుండా, మన దేశ ప్రధాన నగరాల్లోని అనేక చోట్ల ఈ నటుడు ఎన్నో ప్రదర్శనల్లో పాల్గొని తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును, స్థానాన్ని, పేరు, ప్రఖ్యాతులను తెచ్చుకోవడం పీలేరుకే గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి, సత్కరించారు. కార్యక్రమంలో విఎస్ నర్తనశాల వ్యవస్థాపకులు, సీనియర్ రంగస్థల, టీవీ, సినీ కళాకారులు వి. మయూర్ నాథ్ శర్మ, ప్రముఖ కవి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సరస్వతీ శ్రీరామరాజు, షైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్ జాన్, అపిట్కో ప్లేస్మెంట్ ఆఫీసర్ చిరంజీవి (జాఫర్), వార్డు సభ్యులు హబీబ్ బాష, యూట్యూబర్లు సురేష్, మల్లికార్జున, మహేష్, విజయ్, కృష్ణ, బాలకృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సంతానలక్ష్మి శ్రీరెడ్డెమ్మ తల్లి

విశాలాంధ్ర -మదనపల్లి : గుర్రంకొండ మండలం చెర్లోపల్లి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ రెడ్డమ్మ దేవత దేవస్థానమునకు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సంతానం లేని మహిళలు ఆలయ పుష్కరిణిలో పవిత్ర స్నానమాచరించి అమ్మవారి సన్నిధానంలో వరపడి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి పరిమళభరిత పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులుతలెత్తకుండా ,ఈవో శ్రీమతి మంజుల పర్యవేక్షించారు.

గాంధీపురం బిఎస్‌పి ఏనుగు గుర్తు కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి పట్టణం గాంధీపురం నందు ఇంటింటికీ బిఎస్పి ఏనుగు గుర్తు కరపత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మదనపల్లి పట్టణ మరియు గాంధీపురం నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ఏనుగు గుర్తు బహుజన సమాజ్ పార్టీ ప్రాముఖ్యత తెలియజేశారు. కార్యక్రమంలో గాంధీపురం ప్రజలు తమ కాలనీలో విపరీతమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దాంట్లో ప్రధానంగా మూడు నెలల నుండి బియ్యం పంపిణీ జరగలేదని నీళ్లు కూడా సరైన సమయానికి వదలకుండా వారానికి ఒకసారి వదులుతూ ఇబ్బందులు పెడుతున్నారని కాలువలు క్లీన్ చేయకపోవడం వల్ల వ్యాధులకు గురవుతున్నారని అర్హులకు కూడా పెన్షన్లు ఏదో ఒక రూపంలో కట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి పార్టీ ఏనుగు గుర్తు యొక్క ప్రాముఖ్యత తెలియజేసిన అనంతరం గాంధీపురం గంగమ్మ గుడి వద్ద బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీల ఓటు బ్యాంకుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు దళితుల సమస్యలు పట్టించుకున్న పాపానికి పోలేదని, దురదృష్టం ఏమిటంటే స్థానిక అధికారులు అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు . దళితులు ఓట్లతో అధికారంలోకి వచ్చి నేడు దళితులు సమస్యలు మాత్రం పట్టని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని ప్రజలు దగ్గర్లోనే తరిమి కొడతారని ఓట్ల రూపంలో రాబోయే ఎలక్షన్లలో బుద్ధి చెప్తారని తెలియజేశారు. కూలీలుకెళితే గాని పొట్ట గడవని పేదలు ఉన్న ఇలాంటి కాలనీల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి ఇక్కడ పరిస్థితులు వీటికి పూర్తి భిన్నంగా వున్నాయి.కనుక గాంధీపురం వాసులకి బియ్యం పంపిణీ తో పాటు కాలువలు శుభ్రం చేసి అనారోగ్యానికి కాకుండా చూడాలని రోజు మంచి నీరు వదలాలని సోమవారం సాయంత్రం లోపు ఈ సమస్యలకు పరిష్కారం చూపునట్లయితే మంగళవారం రోజున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాంధీపురం బీఎస్పీ మహిళా లీడర్లు సంధ్య రాణి ప్రసన్న స్థానిక బీఎస్పీ నాయకులు రమణ బాలాజీ గంగాధర్ శివ అనిల్ అరుణ్ శీను మని ప్రశాంత్ మహేష్ కన్నా రవి తదితరులు పాల్గొన్నారు

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభం

విశాలాంధ్ర-రామాపురం: రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడితో పాటు అధిక లాభాలను అర్జించవచ్చని రామాపురం మండల ప్రకృతి వ్యవసాయ కోఆర్డినేటర్ నూరం వెంకటరామిరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం తాను సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన మిరప పైరు వాటి వల్ల వచ్చే లాభాలు గురించి వివరించారు ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా రైతు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అర్జించవచ్చని సేంద్రియ ఎరువులు వాడడం ద్వారా భూమి సారవంతముతో పాటు మొక్కలు వ్యాధినిరోధక శక్తిని పెంపొందించి చీడపీడన నివారణ నుంచి తట్టుకోగలరని ఆయన అన్నారు. భూమిలో రసాయనాలు బదులు జీవామృతాలను ఉపయోగించి భూమి యొక్క సారవంతం పెంచి ఆయన అన్నారు రైతు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట పెట్టే ముందు ఒకే రకమైన పంట లేకుండా పలు రకాల పంటలను పెట్టడం వల్ల అధిక దిగుబడి పొందవచ్చని ఆయన అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పెట్టే పంట ఖర్చు కూడా రైతుకు చాలా తక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. అంతేకాక పంటలో లింగాకర్షణ బుట్టలు ఉంచడం ద్వారా పంట నాసించే దోమల వారి నుండి రక్షించవచ్చు అన్నారు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే రైతు రాజు కాగలరని ఆయన అన్నారు.

పాస్‌పోర్టు పోయినది

చుక్కా వెంకటేసు తండ్రి చుక్కా చిన్న వెంకటస్వామి డోర్ నెం. 1/82 చేపలవారిపల్లి గ్రామం, పోతావి పోస్టు, నందలూరు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా. నేను నందలూరు నుండి చేవలవారిపల్లెకు బస్సులో పోతుండగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెంబర్ E3368325. ఈ పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రసుకు గాని, క్రింది ఫోన్ నెంబరు గాని తెలుపగలరు. అలా తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

సెల్ నెం. 63001 12526